విద్యాసమస్యలపై ఎస్ఎఫ్ఐ దీక్ష

పాత కలెక్టరేట్ ఎదుట దీక్షలో పాల్గొన్న విద్యార్థులు

నాగర్కర్నూల్, అక్టోబర్ 29 : పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్ షిప్‌లు అందించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పాత కలెక్టరేట్ ఎదుట విద్యార్థులు దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి తారాసింగ్ మాట్లాడుతూ పట్టణంలో శిథిలావస్థకు చేరుకున్న ప్రభుత్వ జూనియర్ కళాశాలకు భవనాన్ని నిర్మించాలన్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ అందక ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థులు విద్యకు దూరమవుతున్నారన్నారు. వెంటనే ప్రభుత్వం స్పందించి విద్యార్థుల సమస్యలు పరిష్కరించకుంటే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు రాజేశ్‌కార్తీక్, నాయకులు జమాలుద్దీన్, సుధాకర్, శివ, భానుచందర్ పాల్గొన్నారు.

ఉద్యోగులకు పదవీ విరమణ తప్పదు

ఉద్యోగ విరమణ పొందుతున్న నిరంజన్‌ను సన్మానిస్తున్న ఎమ్మెల్యే

- ఎమ్మెల్యే కూచుకుళ్ల రాజేశ్‌రెడ్డి

నాగర్కర్నూల్ టౌన్, అక్టోబర్ 29 : ప్రభుత్వ ఉద్యోగులందరికీ ఉద్యోగ విరమణ సాధారణమేనని ఎమ్మెల్యే కూచుకుళ్ల రాజేశ్‌రెడ్డి అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన వంకేశ్వరం నిరంజన్ (ఎస్ఏ సోషల్) ఉపాధ్యాయ ఉద్యోగ విరమణ సన్మాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తాను సాధారణ రంగు దుస్తులతో రావడానికి ప్రధాన కారణం, బాల్య మిత్రులు వంకేశ్వరం నిరంజన్, లక్ష్మయ్య తోసహా నాగర్కర్నూల్‌లోని నేషనల్ హైస్కూల్‌లో చదువుకున్న ఇతర మిత్రులందరితో కలిసి ప్రశాంతంగా మాట్లాడుకోవడం వీలవుతుందని వచ్చానన్నారు. ఉపాధ్యాయ వృత్తిలో ఎందరో పిల్లలకు మార్గదర్శిలా నిలిచినట్లుగానే తర్వాత కాలంలో సామాజిక సేవ కార్యక్రమాల్లో భాగం కావాలని కోరారు. అనంతరం పదవీ విరమణ పొందుతున్న నిరంజన్‌ను శాలువతో సన్మానించి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ కార్యక్రమాల్లో ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ కాశీం, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ వెంకన్న, పాలమూరు యూనివర్సిటీ కళాశాల చైర్మన్ రాఘవచారి, జిల్లా విద్యాధికారి గోవిందరాజులు, బీఆర్ఎస్ యువ నాయకులు నాగం శశిధర్‌రెడ్డి, బీజేపీ నాయకులు సుధాకర్‌రెడ్డి, బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు రాంచందర్, ఉపాధ్యాయులు, వివిధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

డ్రాపౌట్ల సంఖ్యను తగ్గించాలి

పోస్టర్లను ఆవిష్కరిస్తున్న డీఈవో

- డీఈవో గోవిందరాజులు

నాగర్కర్నూల్ టౌన్, అక్టోబర్ 29 : తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ అవకాశాన్ని అర్హత కలిగిన బడిబయట ఉంటే బాల, బాలికలంతా సద్వినియోగం చేసుకోవాలని డీఈవో గోవిందరాజులు తెలిపారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో ఓపెన్ పది, ఓపెన్ ఇంటర్ ప్రవేశ ప్రచారపోస్టర్‌ను మంగళవారం డీఈవో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పదోతరగతి, ఇంటర్ పరీక్షలను నేరుగా రాసేందుకు అర్హత కలిగిన బడిబయటి బాల, బాలికలంతా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా కో ఆర్డినేటర్ శివప్రసాద్, ఏఐసెంటర్ల కోఆర్డినేటర్లు తదితరులు ఉన్నారు.

కొల్లాపూర్ ఆర్డీవోగా బన్సీలాల్

కొల్లాపూర్, అక్టోబర్ 29 : కొల్లాపూర్ నూతన ఆర్డీవోగా బన్సీలాల్ బాధ్యతలు స్వీకరించనున్నారు. ఇన్‌చార్జ్ ఆర్డీవోగా పనిచేస్తున్న యాదగిరి స్థానంలో రెగ్యులర్ ఆర్డీవోగా గతంలో గజ్వేల్ ఆర్డీవోగా పనిచేసిన బన్సీలాల్ బదిలీపై కొల్లాపూర్‌కు వచ్చారు.

బాచారం అడవిలో డీఎఫ్ఓ పర్యటన

బాచారం అటవీ ప్రాంతాన్ని పరిశీలిస్తున్న డీఎఫ్ఓ రోహిత్ గోపిడి

పెద్దకొత్తపల్లి, అక్టోబర్ 29 : పునరావాస గ్రామాల కోసం మండలంలోని బాచారం అటవీ ప్రాంతంలో డీఎఫ్ఓ రోహిత్ గోపిడి మంగళవారం పరిశీలించారు. మండలంలోని చర్లపల్లి కుడిచింతలబైలు, తాటి గుండాల కొల్లంపేట గ్రామాలకు మొదటి విడుతలో పునరావాసం కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వానికి నివేదిక పంపగా కేంద్రం ఆమోదం తెలిపినట్లు డీఎఫ్ఓ తెలిపారు. రెండో విడుతలో వటువర్లపల్లి గ్రామాన్ని తరలించేందుకు ప్రతిపాదనలు పంపించేందుకు నివేదిక తయారు చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి కుటుంబానికి 5 ఎకరాల భూమి, రూ.15 లక్షల నగదు, 250 గజాల ఇంటి స్థలాన్ని ఇవ్వనన్నట్లు పేర్కొన్నారు.

1167 కుటుంబాలకు పునరావాసం కల్పిస్తున్నట్లు తెలిపారు. డీఎఫ్ఓ వెంట కొల్లాపూర్ రేంజర్ అధికారి చంద్రశేఖర్, ఫారెస్టు అధికారులు ఉన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME
I, **MOHAMMED MOIZUDDIN FATHER OF JUVERIYA FIRDOUSE HAJIRA** (Minor) R/o H.No. 5-6-23/B/2, Shiva Shakti Nagar, Mahbubnagar Town & District, T.G. 509001 old name is **JUVERIYA FIRDOUSE** D/o **MOHAMMED MOIZUDDIN.** I have changed my daughter name as **JUVERIYA FIRDOUS HAJIRA** D/o **MOHAMMED MOIZUDDIN.** (New Name)

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777748

పేద విద్యార్థులకు విద్య దూరం చేయొద్దు

- స్కాలర్‌షిప్‌లకోసం కందనూలులో విద్యార్థుల రాస్తారోకో

నాగర్కర్నూల్ అంబేద్కర్ చౌరస్తాలో ధర్నా నిర్వహిస్తున్న విద్యార్థులు

నాగర్కర్నూల్, అక్టోబర్ 29 : పేద విద్యార్థులకు ఉన్నతవిద్యను దూరం చెయ్యొద్దని ఏబీవీపీ జిల్లా కన్వీనర్ శివశంకర్‌గౌడ్ అన్నారు. పెండింగ్‌లో ఉన్న 7,500 కోట్ల స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ వెంటనే ప్రభుత్వం విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం పట్టణంలోని అంబేద్కర్ కూడలిలో ఏబీవీపీ ఆధ్వర్యంలో విద్యార్థినీ, విద్యార్థులు ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి ఏడాది కావొస్తున్నా విద్యావ్యవస్థను చిన్నాభిన్నం చేస్తున్నదని, విద్యార్థులకు పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు అందించకపోవడంతో చాలా మంది విద్యార్థులు ఉన్నత చదువులకు నోచుకోవడం లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రీయింబర్స్‌మెంట్, స్కాలర్ షిప్‌లకు తూట్లు పొడిచేందుకు ప్రయత్నిస్తున్నదన్నారు. డిగ్రీ, పీజీ, ఇంజినీరింగ్ పూర్తిచేసిన వేలాదిమంది విద్యార్థులకు రీయింబర్స్‌మెంట్ రాక చాలా విద్యాసంస్థల్లో విద్యార్థులకు సర్టిఫికెట్లను యాజమాన్యాలు ఇవ్వడం లేదన్నారు. ఫీజుచెల్లిస్తే తప్పా తాము కళాశాలలను నడపలేమని ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాలు మొరపెట్టుకున్నా ప్రభుత్వం పట్టించుకోక పోవడం దురదృష్టకరమన్నారు. రీయింబర్స్‌మెంట్‌పై ఆధారపడి నడిపిస్తున్న కళాశాలలు వందల సంఖ్యలో ఉన్నాయని, మధ్యలోనే కళాశాల యాజమాన్యాలు చేతులెత్తే పరిస్థితి కనిపిస్తునందన్నారు. ఉన్నత విద్యాలయాలను, విద్యావ్యవస్థను పటిష్ట పర్చాల్సిన ప్రభుత్వమే విద్యను అంధకారంలోకి నెట్టి వేస్తూ నూతనంగా ఇంటర్నేషనల్ స్కూల్స్ అంటూ యూనివర్సిటీలు అంటూ కొత్త హామీలతో చేతులు దులుపుకొంటుంది తప్పా ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదన్నారు.

ఇప్పటికైనా ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్ షిప్‌లను మంజూరు చేయాలని కోరారు. కార్యక్రమంలో విభాగ్ కన్వీనర్ నరేష్ తేజ, నగర కార్యదర్శి బంగారు బాబు, శివకుమార్, శివ సన్ని, శేఖర్, రమేశ్, ఉదయ్, ప్రసాద్, శాంతన్, ప్రశాంత్, మధు, లోకేశ్, నాని, హరిహరణ్, శివ, జూనియర్, డిగ్రీ కళాశాల విద్యార్థులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

వనపర్తికి తరలిన బీఆర్ఎస్ శ్రేణులు

కోడేరు, అక్టోబర్ 29 : 10నెలల కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో రైతు భరోసా రుణమాఫీ కాక రైతన్నల హక్కుల కోసం మంగళవారం వనపర్తిలో నిర్వహించిన రైతన్నకోసం రణం బాట కార్యక్రమానికి మండలంలోని వివిధ గ్రామాలనుంచి బీఆర్ఎస్ శ్రేణులు తరలి వెళ్లారు. మాజీమంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన కార్యక్రమానికి ఆయా గ్రామాల నుంచి పలు వాహనాల్లో తరలి వెళ్లారు. వారిలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు రఘువర్ధన్‌రెడ్డి, మండలాధ్యక్షుడు రాజశేఖర్‌గౌడ్, నాయకులు శ్రీశైలం, చంద్రశేఖర్‌రెడ్డి, సోమనాథ్, బొట్టు వెంకటస్వామి, ధర్మరాజు, శేషిరెడ్డి, ఇతర నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పెద్దకొత్తపల్లి నుంచి..

పెద్దకొత్తపల్లి, అక్టోబర్ 29 : వనపర్తిలో నిర్వహించిన బీఆర్ఎస్ సభకు మండలంలోని అన్ని గ్రామాల నుంచి బీఆర్ఎస్ కార్యకర్తలు భారీగా తరలి వెళ్లారు. ఈ సందర్భంగా మండలాధ్యక్షుడు గణేశ్‌రావు మాట్లాడుతూ కాంగ్రెస్ చేసిన ఆరాచకాలపై ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని, ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలను అమలుపరిచే వరకు ప్రభుత్వంపై పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. సమావేశానికి తరలిన వారిలో నాయకులు సింగిల్‌విండో చైర్మన్ రాజ గౌడ్, రైతు సమితి మాజీ అధ్యక్షుడు నాగరాజు, రాజశేఖర్, రవినాయక్, పరమేశ్వర్, వివిధ గ్రామాల నాయకులు తదితరులు ఉన్నారు.

వ్యవసాయ విస్తరణ అధికారుల నిరసన

తిమ్మాజిపేట రైతువేదికలో నిరసన తెలుపుతున్న ఏఈవోలు

తిమ్మాజిపేట, అక్టోబర్ 29 : రాష్ట్రంలో వివిధ ప్రాంతాలకు చెందిన వ్యవసాయ విస్తరణ అధికారులను సస్పెండ్ చేయడాన్ని వ్యతిరేఖిస్తూ మండల కేంద్రంలో ఏఈవోలు నిరసన తెలిపారు. మంగళవారం స్థానిక రైతు వేదికలో నల్ల బ్యాడ్జీలతో బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వ డిజిటల్ క్రాప్‌సర్వేను వ్యతిరేఖించిన 160మందిని సస్పెండ్ చేయడం శోచనీయమన్నారు. వారిని తిరిగి విధుల్లోకి తీసుకునేంతవరకు తమ నిరసన కొనసాగుతుందని తెలిపారు. కార్యక్రమంలో ఏఈవోలు సాయిరాం, అబ్దుల్లా, శివకుమార్, శివసాగర్, నాజ్‌నీన్, సాయిత, హేమ తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటి కుటుంబ సర్వే విజయవంతంగా నిర్వహించాలి

ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క

వీసీలో పాల్గొన్న కలెక్టర్, అదనపు కలెక్టర్లు, అధికారులు

నాగర్కర్నూల్ టౌన్, అక్టోబర్ 29 : సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే విజయవంతంగా నిర్వహించాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఆర్థిక, ఇంధన శాఖల మంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. మంగళవారం మదిర నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లాల కలెక్టర్లు, రాష్ట్రస్థాయి అధికారులకు ఇంటింటి సమగ్ర కుటుంబ సర్వే నిర్వహణపై పలు సూచనలు, సలహాలను చేశారు. సమావేశంలో కలెక్టర్ సంతోష్, అదనపు కలెక్టర్లు సీతా రామారావు, దేవసహాయం, సంబంధిత జిల్లా అధికారులు పాలొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజల సామాజిక, ఆర్థిక, రాజకీయ, విద్య, కుల, ఉద్యోగ వివరాల స్థితిగతుల సేకరణకు నిర్వహిస్తున్న సర్వే దేశచరిత్రలో నిలిచే విధంగా దేశంలోనే ప్రప్రథమంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తుందన్నారు. మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ.. అత్యంత ప్రతిష్టాత్మకంగా సేకరిస్తున్న సమగ్ర ఇంటింటి సర్వేలో ప్రజల ప్రతి సమాచారాన్ని పకడ్బందీగా డేటా ఎంట్రీ చేయించేందుకు అధికారులు ప్రత్యేక పర్యవేక్షణ అధికారులను నియమించాలని మంత్రి సూచించారు. వివరాల సేకరణ, నమోదు ప్రక్రియలు అధికారులు జాగ్రత్తగా పొందుపర్చాలని జూపల్లి కృష్ణారావు హైదరాబాద్‌లోని సెక్రెటరియట్ నుంచి వీసీలో కలెక్టర్లకు తెలియజేశారు. కలెక్టర్ సంతోష్ మాట్లాడుతూ మండలస్థాయి సిబ్బందికి శిక్షణ తరగతులను నిర్వహించడం జరిగిందని, జిల్లా నోడల్ అధికారిగా అదనపు కలెక్టర్‌కు ప్రతి మండలానికి నోడల్ అధికారిగా నియమించారని తెలిపారు.

రాకపోకలకు మార్గం సుగమం

మొల్గర-ఉల్పరవాగుపై మరమ్మతులు చేస్తున్న సిబ్బంది

ఉప్పునుంతల, అక్టోబర్ 29 : వర్షాలకు మండలంలోని మొల్గర-ఉల్పర దుందుభీ వాగు వద్ద కాజ్‌వే రోడ్డు కుంగి పోవడంతో 10 రోజులుగా రాకపోకలు నిలిచి పోయాయి. అచ్చంపేట-కల్వకుర్తి బస్సులు రాక ప్రజలు విద్యార్థులు ఇబ్బందులు పడుతుండడంతో వివిధ గ్రామాల ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకపోయారు. స్పందించిన ఎమ్మెల్యే మంగళవారం తాత్కాలికంగా రోడ్డు మరమ్మతులు చేయించారు.

పటాకుల అమ్మకాలలో జాగ్రత్తలు తప్పనిసరి

దుకాణదారులకు అవగాహన కల్పిస్తున్న ఫైర్‌అధికారి శంకర్‌గౌడ్

అచ్చంపేట రూరల్, అక్టోబర్ 29 : పటాకులు అమ్మకాలు చేసేటప్పుడు తగిన జాగ్రత్తలు వహించాలని ఫైర్‌స్టేషన్ అధికారి శంకర్ గౌడ్‌అన్నారు. అచ్చంపేటలో 9మంది పటాకులు విక్రయించడానికి యజమానులు అనుమతుల కోసం మొత్తం11 మంది దరఖాస్తు ఆన్ లైన్ ద్వారా చేసుకోగా లింగాలలో ఒకరిని రిజక్ట్ చేసి అచ్చంపేటలో 9 మంది, దోమలపెంటలో ఒక్కరికి అమ్మకాల కోసం అనుమతులను ఇచ్చామన్నారు. మంగళవారం పటాకుల దుకాణా సముదాయాల్లో ప్రమాదాలు కాకుండా జాగ్రత్తలను తెలిపి ర్యాలీ నిర్వహించారు. పట్టణంలో రద్దీగా ఉండే కన్నయ్య రైస్‌మిల్‌లో పటాకుల దుకాణాలు ఏర్పాటు చేశారని పట్టణవాసులు ఆరోపిస్తున్నారు. ఈ విషయమై ఫైర్‌స్టేషన్ అధికారి శంకర్ గౌడ్ను వివరణ కోరగా కొత్తగా విధుల్లో చేరాను ఈ ఏడాది స్థలం మార్చలేమని సర్దిచెప్పారు.

సీసీరోడ్డు పనులు ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్మన్ ఎడ్మసత్యం

ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి పనులు

- సీసీ రోడ్డును ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్

కల్వకుర్తి, అక్టోబర్ 29 : మున్సిపాలిటీలో ప్రాధాన్యతాక్రమంలో అభివృద్ధి పనులు చేపడుతున్నామని మున్సిపల్ చైర్మన్ ఎడ్మసత్యం పేర్కొన్నారు. పట్టణంలో 11వ వార్డులో రూ.22 లక్షలతో చేపట్టిన సీసీరోడ్డు నిర్మాణ పనులకు మంగళవారం ఆయన భూమిపూజ చేసి ప్రారంభించారు. కార్యక్రమంలో వైస్‌చైర్మన్ షాహిద్, మాజీచైర్మన్ శ్రీశైలం, కౌన్సిలర్లు చైతన్య, కిషోర్‌రెడ్డి భోజిరెడ్డి, శ్రీను, యాదమ్మ శ్రీను, పద్మచిన్న, మంజూల, పీఏసీసీఎస్ చైర్మన్ జనార్దన్‌రెడ్డి, డైరెక్టర్ వెంకటయ్య పాల్గొన్నారు.కాగారా ధాకృష్ణ కాలనీకి చెందిన మధు కుటుంబాన్ని మున్సిపల్ చైర్మన్ పరామర్శించారు. మధు సోదరుడు శ్రీనుచారి అనారోగ్యంతో చని పోయారు.

శరవేగంగా అయ్యప్పఆలయ నిర్మాణ పనులు

ఆలయ నిర్మాణానికి రూ.లక్ష విరాళం అందజేస్తున్న దాత

అచ్చంపేటటౌన్, అక్టోబర్ 29 : శరవేగంగా అయ్యప్ప ఆలయ నిర్మాణ పనులు జరుగుతున్నాయని ఆలయ అధ్యక్షుడు మహేశ్‌చారి అన్నారు. మంగళవారం గుడి నిర్మాణ ఖర్చుల నిమిత్తం దాతలు విరాళాలు అందిస్తున్నారని తెలిపారు. అదేవిధంగా నవంబర్ 10వ తేదీనుంచి 45రోజుల పాటు అన్నప్రసాదం స్వాములకు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఎమ్మెల్యే వంశీకృష్ణ తమవంతుగా విరాళాన్ని అందిస్తామని హామీ ఇచ్చారని తెలిపారు.

ముగిసిన పీస్ పోస్టర్ కాంపిటేషన్

అచ్చంపేట టౌన్, అక్టోబర్ 29 : లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో పీస్ పోస్టర్ కాంపిటేషన్ విజయవంతంగా ముగిసింది. మంగళవారం అచ్చంపేట పట్టణంలోని జెడ్పీ బాలికల పాఠశాలలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు క్లబ్ అధ్యక్షుడు వెంకటేశ్ తెలిపారు. అనంతరం గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో క్లబ్ సెక్రటరీ శ్రీనివాస్, కోశాధికారి శివశంకర్, జోన్ చైర్మన్ శ్రీనివాసులు, నర్సింహారావు పాల్గొన్నారు.

విద్యా, వైద్యరంగాన్ని పట్టించుకోని ప్రభుత్వం

చారకొండ, అక్టోబర్ 29 : విద్యా, వైద్యరంగాన్ని ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ధర్మ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు సాయిమహేశ్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంతో పాటు కేజీబీవీని ఆ పార్టీ మండల అధ్యక్షుడు చంద్రశేఖర్‌తో కలిసి పరిశీలించి, సమస్యలు తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఆ పార్టీ మండల ఉపాధ్యక్షుడు వెంకటేశ్, కార్యదర్శి మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్‌ఘాతంతో మాజీ సర్పంచ్ మృతి

సురేందర్(ఫైల్)

వంగూరు, అక్టోబర్ 29 : లిఫ్ట్ సర్వీసింగ్ చేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుదాఘాతంతో మాజీ సర్పంచ్ మృతి చెందిన ఘటన హైదరాబాద్‌లో మంగళవారం చోటు చేసుకున్నది. కుటుంబ సభ్యుల కథనం ప్రకారం మండలంలోని మిట్టసదగోడు గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు, మాజీ సర్పంచ్ సురేందర్(46)హైదరా బాద్‌లో లిఫ్ట్ సర్వీసింగ్ చేస్తుండగా ప్రమాదవశాత్ విద్యుత్ తాకి గురై మృతి చెందాడు. మృతుడికి భార్య శైలజ, ఇద్దరు కుమారులు ఉన్నారు. సురేందర్ మృతితో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. మృతదేహాన్ని అంత్యక్రియల నిమిత్తం హైదరా బాద్ నుంచి గ్రామానికి తరలించారు.

రెండు బైక్‌లు ఢీ : ఇద్దరికి గాయాలు

వెల్దండ, అక్టోబర్ 29 : రెండుబైకులు ఎదురెదురుగా ఢీ కొనడంతో ఇద్దరికీ గాయాలైన ఘటన కొట్ర గ్రామంలో చోటు చేసుకున్నది. వివరాలోకెళ్తే.. మండలంలోని కొట్రకు చెందిన రవీందర్ అనే వ్యక్తి గ్రామం నుంచి తిమ్మినోనిపల్లి సమీపంలో మేస్త్రి పనికి బైక్‌పై వెళ్తుండగా కొట్ర సమీపంలో రఘుపతిరావు బావి వద్ద మూలమలుపులో కల్వకుర్తి వైపు నుంచి వస్తున్న పల్సర్‌బైక్ ఎదురెదురుగా ఢీ కొనడంతో రవీందర్‌కు తీవ్రగాయాలయ్యాయి. కాగా పల్సర్ బైక్‌పై ఉన్న కొండపల్లి పెద్దయ్యకు గాయాలైనట్లు స్థానికులు తెలిపారు. ఇరువురిని చికిత్స నిమిత్తం కల్వకుర్తి ప్రభుత్వ దవాఖానకు తరలించగా రవీందర్ తలకు బలమైన గాయం కావడంతో మెరుగైన వైద్యం కోసం వైద్యులు హైదరాబాద్‌కు తరలించారు. ఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేయనున్నట్లు రవీందర్ కుటుంబ సభ్యులు తెలిపారు.

చోరీకి గురైన ఎద్దులు

తాడూరు, అక్టోబర్ 29 : ఎద్దులు చోరీ అయిన ఘటన మండలంలో చోటుచేసుకున్నది. పోలీసులు వివరాల ప్రకారం.. యంగంపల్లికి చెందిన కోడేల రాజు అనే రైతుకు చెందిన రెండుఎద్దులు కల్వకుర్తి, నాగర్‌కర్నూల్ ప్రధాన రహదారి రోడ్డు సమీపంలోని తన పొలంలో పశువుల కొట్టంలో కట్టేశారు. సోమవారం అర్ధరాత్రి గుర్తు తెలియని వ్యక్తులు రెండు ఎద్దులను బొలేరో వాహనంలోఎత్తుకెళ్లారు. ప్రతిరోజూ యథావిధిగా పశువుల కొట్టంలో కట్టగా మంగళవారం ఉదయం రైతు వెళ్లిచూడగా తన ఎద్దులు కన్పించకపోవడంతో పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఎస్సై గురుస్వామి కేసును మోటు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

బాధితులకు సెల్‌ఫోన్ల అందజేత

ఉప్పునుంతల, అక్టోబర్ 29 : మండలంలో సెల్ ఫోన్లు పోగొట్టుకున్న బాధితులకు ఎస్సై వెంకట్‌రెడ్డి మంగళవారం అందజేశారు. అచ్చంపేటకు చెందిన బసవయ్య, ఉప్పునుంతలకు చెందిన భాస్కర్, ఫిరట్వాన్‌పల్లికి చెందిన లింగేశ్‌యాదవ్‌కు ఫోన్లను పోగొట్టుకున్నారు. వారు పోలీస్‌స్టేషన్ లో ఫిర్యాదు చేయగా, ఛేదించి ఫోన్లను బాధితులకు అందజేశారు.

20 గొర్రెల అపహరణ

ఉప్పునుంతల, అక్టోబర్ 29 : ఉప్పునుంతలకు చెందిన గణేశ్‌కు చెందిన 20గొర్రెలు సోమవారం రాత్రి అపహరణకు గురయ్యాయని బాధితుడు మంగళవారం తెలిపారు. బాధితుని కథనం ప్రకారం తన పొలంలో గొర్రెల మందను నిలుపగా గుర్తు తెలియని దుండగులు సోమవారం రాత్రి మంద వద్దకు వాహనంలో వచ్చి మందలో ఉన్న 20గొర్రెలను అపహరించుకపోయినట్లు బాధితుడు తెలిపారు. వాటివిలువ రూ.3లక్షలు ఉంటుందన్నారు.

9 కొత్తపోలింగ్ కేంద్రాల ఏర్పాటు

కల్వకుర్తి రూరల్, అక్టోబర్ 29 : నియోజకవర్గంలోని వెల్దండ, కడ్తాల, ఆమనగల్లు మండలాల్లో కొత్తగా 9 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు ఆర్డీవో శ్రీను తెలిపారు. మంగళవారం ఆర్డీవో కార్యాలయంలోడ్రాఫ్ట్ ఫొటో ఎలక్ట్రోరల్ రోల్‌ను ఎలక్షన్ డీటీ అనితతో కలిసి పబ్లిష్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో నియోజకవర్గంలో 262 పోలింగ్ కేంద్రాలుండగా ఇపుడు 9 కొత్తగా పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. మొత్తం ఓటర్లు 2,45,372 ఉండగా వారిలో 1,23,934 మంది పురుష ఓటర్లు, 1,21,436 మంది మహిళా ఓటర్లు, 2 ఇతరులు ఉన్నారు.

తూతూ మంత్రంగా సామాజిక తనిఖీ

బిజినేపల్లి, అక్టోబర్ 29 : మండల ప్రజాపరిషత్ కార్యాలయం వద్ద మంగళవారం 14వ సామాజిక తనిఖీ సమావేశం తూతూ మంత్రంగా నిర్వహించారు. సమావేశంలో వాస్తవానికి అధికారులు, ఫీల్డ్‌అసిస్టెంట్లు, పంచాయతీ కార్యదర్శులు ప్రధానంగా ఉపాధిహామీ సమక్షంలో నిర్వహించాలి. కానీ సమావేశానికి ఏ ఒక్క కూలీ కూడా హాజరుకాలేదు. గ్రామాల్లో కూడా గ్రామసభలు నిర్వహించి చాటింపు చేయలేదని గ్రామస్తులు ఆరోపించారు.కొన్ని గ్రామాల్లో పనిచేయని వారికి కూలీడబ్బులు చెల్లించడం, మస్టర్లలో సంతకాలు లేకపోవడం, పర్యవేక్షణాలోపం తోడైంది. కాగా ఉదయం నుంచి రాత్రివరకు సమావేశాన్ని వంతుకు గంతేసినట్లు తూతూ మంత్రంగా నిర్వహించి వదిలేశారు. కార్యక్రమంలో అదనపు డీఆర్‌డీవో రాజేశ్వరి, ఎంపీడీవో ఖతాలప్ప, ఏపీవో మల్లికార్జున్, సిబ్బంది ఉన్నారు.

రుణమాఫీ పూర్తిస్థాయిలో చేయాలి

చారకొండ, అక్టోబర్ 29 : రైతులకు ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం రూ.2లక్షల వరకు పూర్తిస్థాయిలో రుణమాఫీ చేయాలని బీఆర్ఎస్ నేత గజ్జెయాదయ్యగౌడ్, పార్టీ యువజన మండలాధ్యక్షుడు చండీశ్వర్‌గౌడ్ మంగళవారం ప్రకటనలో పేర్కొన్నారు. ప్రభుత్వం ఎన్నికల ముందు సాధ్యం కానీ హామీలు గుప్పించి గద్దెనెక్కిన తర్వాత వాటిని అమలు చేయడంలో కాలయాపన చేస్తుందన్నారు.

ఎల్ ఆర్ఎస్ పక్రియ పరిశీలన

ఊర్కొండ, అక్టోబర్ 29 : మండలంలోని ఇప్పపహాడ్‌లో ఎల్ఆర్ఎస్ ప్రక్రియను మంగళవారం ఎంపీవో లక్ష్మణ్‌నాయక్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సకాలంలో ఇంటిపన్ను చెల్లించి గ్రామాభివృద్ధికి తోడ్పాటు అందించాలని కోరారు.

వి